PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

బుధవారం 30-09-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :120 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

## క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..!

## మోహన్ భాగవత్



2లో

## ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే



2లో

# టీజీఎస్పీడీసీఎల్‌లో ... విస్తృతంగా 'ప్రజాబాట'



- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు
- సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం
- టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహణ

### టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

- 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో కొత్త రికార్డు
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్ధవంతంగా తీర్చుతున్న విద్యుత్ సంస్థలు
- తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. నేడు మధ్యాహ్నం 3:52 గంటలకు 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది.

2లో

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఌ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశానుసారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, లైన్ సిబ్బంది పాల్గొని ప్రజల మధ్యకు వెళ్లి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు (ట్రీ ప్రూనింగ్), డీటీఆర్ యార్డుల పరిశుభ్రత, సబ్‌స్టేషన్ల పరిసరాల శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కలు క్రీపర్స్ తొలగింపు, ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు మరియు నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

2లో

### డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు



2లో

### న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



2లో

- కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారు... న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు...

## మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:



2లో

హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.




2లో

## ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

తిరుపతి: ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను ఇబ్బంది పెట్టడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్..

## జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు



2లో

- కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందన్న చంద్రబాబు
- పల్లె పండుగ 3.0కు రూ.11,085 కోట్లు
- గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లకు చర్యలు
- గ్రామీణాభివృద్ధిలో పవన్ కీలక మార్పులు
- ఉదయగిరిని పండ్లతోటల హబ్‌గా మారుస్తామని వెల్లడి

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
సందేశం టైమ్స్
నిజం దాగదు - వార్త ఆగదు
30-09-2026

# సంపాదకీయం

## పరీక్షలు: పొదల వెనక పులులు!

కొన్నేళ్లుగా, పదో తరగతి విద్యార్థులూ, ఇంటర్ విద్యార్థులూ, ఆఖరికి ఐఐటీ విద్యార్థులూ, ఆ చదువుల భారం మోయలేక, ముఖ్యంగా పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేక, ప్రాణాలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. 2014 నుంచి 2024 వరకు గత పదేళ్ల కాలంలోనే భారతదేశంలో 1 లక్షా, 23వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి.

నిన్న మొన్న, బొంబాయి ఐఐటీలో ఒక విద్యార్థి, పరీక్ష హాల్లో కాపీ కొడుతూ పట్టుబడడం, తర్వాత ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. ఈ సంఘటన విన్నాక, గతంలో, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో టీచరుగా ఉన్నప్పుడు, పరీక్షల నిర్వహణకు సంబంధించి నా అనుభవాలు కొన్నిటిని చెప్పాలనిపించింది. నా సర్వీసులో, చివరి 7 సంవత్సరాలలో, 'సోషియాలజీ'లో నేను పరీక్షలు ఎలా నిర్వహించేవాణ్నో మాత్రమే చెపుతాను. నేను పాఠాలు చెప్పే ఆప్షనల్ కోర్సులకు, వేరు వేరు సబ్జెక్టులకు సంబంధించిన విద్యార్థులు ప్రతి సంవత్సరమూ, సగటున 80--90 మంది వచ్చేవారు. వాళ్లందరూ, ఇంటర్ పూర్తిచేసి, 5 సంవత్సరాల మాస్టర్స్ కోర్సుకు వచ్చినవాళ్లే. వాళ్లు రకరకాల రాష్ట్రాలనించీ, వేరువేరు కుటుంబాలనించీ, వచ్చినవాళ్లు. యూనివర్సిటీలో, వాళ్ల సంఖ్యలు నూటికి: ఎస్సీలు--15, ఎస్టీలు--8, ఓబీసీలు--27, ఓసీలు--50. వాళ్లలో దాదాపు సగం మంది ఇంగ్లీషు మీడియంలోనూ, మిగతా సగం ప్రాంతీయ భాషల మీడియంలలోనూ చదువుకున్నవారు. ఇంగ్లీషు మీడియం చదువుకున్న వారిలో కూడా, ఇంగ్లీషు అంతగా రానివారే ఎక్కువమంది. అందువల్ల, నేను సగం ఇంగ్లీషులోనూ, కొంత హిందీ--ఉర్దూలోనూ పాఠాలు చెప్పేవాణ్ని. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం సోషియాలజీ పాఠాలూ, పరీక్షలూ ఇంగ్లీషులోనే జరగాలి. కానీ, నేను విద్యార్థుల పరిస్థితి అర్థం చేసుకుని, ఆ నిబంధనను పాటించలేదు. ప్రతి పాఠానికీ సంబంధించి, కొన్ని ముఖ్యమైన పాయింట్లను, నిర్వచనాల రూపంలోనూ, క్లుప్తమైన వివరణల రూపంలోనూ, నేనే టైప్ చేసి, యూనివర్సిటీ ఆఫీసు ద్వారా ప్రింటవుట్లు తీయించి, స్పైరల్ బైండింగు చేయించి, క్లాసులో ఎంతమంది వుంటే అంతమందికీ ఒక్కో హ్యాండవుట్ల పుస్తకం లైబ్రరీ వాళ్లు ఇచ్చే ఏర్పాటు చేశాను. పరీక్షా పత్రాలు ఇంగ్లీషులోనే ఉండేవి. పది ప్రశ్నలు ఇచ్చి, వాళ్లకు నచ్చిన 5 ప్రశ్నలకు జవాబులు రాయమనేవాణ్ని. ఆ పది ప్రశ్నలూ పదిరోజుల ముందే బహిరంగంగా అందరికీ ఇచ్చేసే వాణ్ని. జవాబులు, వీలైనంత వరకూ ఇంగ్లీషులోనే రాయమనేవాణ్ని. ఇంగ్లీషులో స్పెల్లింగు తప్పులూ, గ్రామరు తప్పులూ వున్నా, మార్కులు 'కట్' చెయ్యననే వాణ్ని. ఎందుకంటే, నాది ఇంగ్లీషు కోర్సు కాదు కాబట్టి. విషయం అర్థం అయిందా లేదా అనేది ముఖ్యం గానీ, ఇంగ్లీషు

## న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి

మొదటిపేజీ తరువాయి
కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారు... న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదుకేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారుకేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉంది అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయి2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగింది ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఒకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారు ..వేముల వీరేశం ,మందుల సామ్యుల్స్ చావు డప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారు ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారు సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరు..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందికాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు ముఖ్యమంత్రిని నిలదీయాలిఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి... ప్యాకేజీ విధానాన్ని రద్దు చేయాలిఎక్కడ ఏ పని అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలిలేకపోతే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు వచ్చే సారి జనరల్ నియోజకవర్గాల్లో పోటీ చేయాలిఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు కూడా కమిషన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖలోని అధికారులు చెప్తున్నారు సబ్ స్టేషన్లకు పిలిచిన టెండర్లు రద్దు చేసే వరకు పోరాడతాం(ఈ ప్రెస్ మీట్లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ ,బీ ఆర్ ఎస్ నేతలు కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ ,కురువ పల్లయ్య వీరబాబు ,రాజు పాల్గొన్నారు )..బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు ఏ తెలంగాణ భవన్ ..కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారనీ న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయిఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదనీ పేర్కొన్నారు కేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారనీ అన్నారు కేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉందన్నారు అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయనీ 2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ గుర్తు చేశారు ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఒకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ..వేముల వీరేశం ,మందుల సామ్యుల్స్ చావు డప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదనీ మండిపడ్డారు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారనీ ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారనీ సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరనీ ..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందనీ కాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు

## టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

మొదటిపేజీ తరువాయి
గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పొలాలను సందర్శించి వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకున్నారు. వ్యవసాయ ఫీడర్లు, డీటీఆర్‌లు, విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టారు.అలాగే డీటీఆర్‌ల వద్ద పేరుకుపోయిన చెత్త, పొదలు, అనవసర మొక్కలను తొలగించి "క్లీన్ అండ్ గ్రీన్ డీటీఆర్" లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు, యార్డ్ క్లీనింగ్, పరికరాల తనిఖీలు, భద్రతా ప్రమాణాల అమలును అధికారులు సమీక్షించారు.విద్యుత్ అంతరాయాలకు కారణమవుతున్న దెబ్బతిన్న హెచ్‌ఆర్‌సీ ఫ్యూజ్ బేస్‌లు, బుష్‌రాడ్లు, లూజ్ జంపర్లు, లోడ్ అసమతుల్యత, ఎల్‌టీ కేబుల్ లోపాలు, దెబ్బతిన్న నిర్మాణాలు, చెట్ల కొమ్మల తాకిడితో ఏర్పడే సమస్యలు గుర్తించి వెంటనే సరిదిద్దారు. అనేక ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, లోడ్ బ్యాలెన్సింగ్, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, విద్యుత్ లైన్ల తనిఖీలు చేపట్టారు.ప్రజాబాట సందర్భంగా అధికారులు వినియోగదారులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అధిక ఫిర్యాదులు నమోదవుతున్న డీటీఆర్‌లు, ఫీడర్లు, లో-వోల్టేజ్ సమస్యలు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. స్థానిక ప్రజలతో మమేకమై విద్యుత్ సేవల నాణ్యతపై అభిప్రాయాలను సేకరించారు.గద్వాల, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్, మేడ్చల్, సూర్యాపేట, నల్గొండ, సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, హబ్సిగూడ, మౌలాలి, చార్మినార్, నారాయణగూడ, తూప్రాన్, బాలాపూర్, నారపల్లి తదితర ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, సబ్‌స్టేషన్ నిర్వహణ, యార్డ్ క్లీనింగ్, విద్యుత్ నెట్‌వర్క్ బలోపేత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, "ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించడం ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడం, డీటీఆర్లు సబ్‌స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం, చెట్ల కొమ్మల వల్ల ఏర్పడే అంతరాయాలను నివారించడం, రైతులు మరియు వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉంది" అని తెలిపారు.టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ వ్యవస్థలోని లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం, వినియోగదారుల ఫిర్యాదులను తగ్గించడం, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు.

## టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

మొదటిపేజీ తరువాయి
ఇంతకుముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 11,828 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 11, 2026న మధ్యాహ్నం 12:44 గంటలకు నమోదైంది. తాజాగా నమోదైన డిమాండ్‌తో ఆ రికార్డు అధిగమించబడింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 28న 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్ సాయంత్రం 6:42 గంటలకు నమోదవగా, 82.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు నమోదైన గరిష్ట డిమాండ్ 4,782 మెగావాట్లు, ఇది మే 22, 2026న సాయంత్రం 3:33 గంటలకు నమోదైంది. అదే రోజున 101.07 మిలియన్ యూనిట్ల గరిష్ట విద్యుత్ వినియోగం కూడా నమోదైంది.తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కూడా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ ట్రాన్స్‌కో స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ూాణజ) వివరాల ప్రకారం సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ మధ్యాహ్నం 12:56 గంటలకు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 19,543 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 9, 2026న ఉదయం 10:41 గంటలకు నమోదైంది.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలకు, రైతులు సాగు చేస్తున్న వరి మరియు ఇతర పంటలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వం నిరంతరాయంగా అందిస్తోంది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణతో విద్యుత్ సరఫరా కొనసాగుతోంది.తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో చేపడుతున్న ముందస్తు ప్రణాళికలు, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, ప్రసార మరియు పంపిణీ వ్యవస్థల ఆధునీకరణ చర్యల ఫలితంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ఎలాంటి అంతరాయం లేకుండా తీర్చగలుగుతున్నామని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు.భవిష్యత్‌లో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో రైలు విస్తరణ, వ్యవసాయ రంగం పట్టణీకరణ కారణంగా విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌కో మరియు డిస్కంలు సమగ్ర ప్రణాళికలతో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్య పెంపు కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఀ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందస్తు ప్రణాళికలు, నెట్‌వర్క్ బలోపేతం మరియు సమర్థవంతమైన నిర్వహణ ద్వారా విజయవంతంగా తీర్చగలుగుతున్నాం. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడమే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం అని తెలిపారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్..

### జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
"పల్లె పండుగ 3.0 కోసం రూ.11,085 కోట్ల నిధులు కేటాయిస్తున్నాం. మన పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయి. పవన్ కల్యాణ్.. గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక మార్పులు తెచ్చారు. పంచాయతీరాజ్‌శాఖలో పలు కార్యక్రమాలు చేపట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశాం. ఉదయగిరి నుంచి పల్లెల్లో నవోదయానికి నాంది పలికాం. గ్రామాల్లో పేదరికం తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టాం.ఉదయగిరి నియోజకవర్గం.. పండ్లతోటల హబ్‌గా మారుతుంది. రెండేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు మీరంతా గుర్తుంచుకోవాలి. సూపర్‌సిక్స్ హామీలిచ్చి మాట నిలబెట్టుకున్నాం. అనేక కష్టాలున్నా తట్టుకుని పలు పథకాలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి ద్వారా మహిళలకు అండగా నిలిచాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. స్థానిక సంస్థల్లో మాకు అండగా నిలిచేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారు" అని సీఎం అన్నారు.

## మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:

మొదటిపేజీ తరువాయి
సర్ ప్రకియ వల్లే గెలిచామని కేరళ కాంగ్రెస్ నేతలు ప్రకటించిన విషయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మర్చిపోయిందా? అని నిలదీశారు."మోదీ ఎందుకు రాజీనామా చేయాలి? మూడుసార్లు వరుసగా దేశ ప్రజలు అప్రతిహతంగా గెలిపించినందుకు రాజీనామా చేయాలా? దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని, భారతీయుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నందుకు రాజీనామా చేయాలా? మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయం. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమే.సర్ సిబ్బంది అంతా రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? సర్‌లో పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునే వ్యవస్థ ఉంది. కేంద్రంపై నెపం నెట్టడం దుర్మార్గం. ఇటలీ మూలాలున్న కాంగ్రెస్ నేతలకు భారత ప్రజాస్వామ్యమంటే చులకన. సర్ కొత్త ప్రక్రియ కానేకాదు. గతంలోనూ నిర్వహించారు. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది.ఎన్నికల్లో ఎవరు గెలవాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ఎన్నికల్లో ఎవరు ఓటు వేయాలనేది చట్టబద్ధమైన ఓటరు జాబితా నిర్ణయిస్తుంది.

## క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: క్యాన్సర్ మందులను అధిక ధరకు విక్రయిస్తుండటంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఔషధాల ధరలపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఒక క్యాన్సర్ ఔషధంపై.. రూ.27 వేల ఎంఆర్‌పీ ముద్రించడం దిగ్భ్రాంతికరమని పేర్కొంది. అన్ని మందులపై ఏకరీతిగా 16 శాతం మార్జిన్ ఉండాలని తెలిపింది. అదేవిధంగా తమ మెడికల్ దుకాణాల నుంచే మందులు కొనాలంటూ ఆస్పత్రులు నిర్దేశించడంపై దృష్టి సారించాలని కేంద్రానికి సూచించింది. ఈ విధానం వల్ల సామాన్యుడే నష్టపోతున్నాడని పేర్కొంది.

## కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..! మోహన్ భాగవత్

మొదటిపేజీ తరువాయి
కొందరు మాత్రమే బాగుపడటం అభివృద్ధి కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు సమానంగా అందితేనే అది సాధ్యమవుతోందని తెలిపారు. మహారాష్ట్ర(ఝుష్ణుతీుంష్ట్రీఝ)లోని యవత్మాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యంగా పేదలు, వెనుకబడిన వర్గాలు ఉన్నతస్థాయికి చేరాలి. సమాజంలో అట్టడుగువర్గాలు కూడా సంతోషంగా ఉండాలి. అప్పుడే దేశం సంతోషంగా ఉంటుంది. అభివృద్ధి కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు. ప్రజలు కూడా అందులో భాగస్వాములు కావాలి" అని భాగవత్ పిలుపునిచ్చారు.

"అందరూ ఒకే స్థాయిలో ఉండటం సాధ్యం కాకపోయినప్పటికీ.. ధనికులు, పేదల మధ్య తేడా ఎక్కువగా ఉండకూడదు. ప్రతి ఒక్కరికీ ఆహారం, దుస్తులు, ఇల్లు కనీస సదుపాయాలు అందాలి. విద్య, వైద్యం అందుబాటులో ఉండాలి. అభివృద్ధి కోసం ప్రకృతిని నాశనం చేయడం సరికాదు. దేశంలో సేంద్రియ, మిశ్రమ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం ఇతరులపై ఆధారపడకుండా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి" అని సూచించారు.

## ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే

మొదటిపేజీ తరువాయి
ఓటర్ల జాబితా సవరణ లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకలకు ప్రధాని మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. ప్రజాస్వామ్య పునాదులను, రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర వ్యవస్థలను ఒక క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. మంగళవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జఔజ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఎన్నికల జాబితాల్లో మార్పులకు సంబంధించిన సమాచారం మొత్తం బహిర్గతం చేయాలి. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాలను సకాలంలో అందించాలి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉంది" అని ఖర్గే సూచించారు. ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు.. సీఈసీ చర్యలు ఏకపక్షంగా ఉన్నాయని పేర్కొన్నారని ఖర్గే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడని వ్యాఖ్యానించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ భాజపా చేతిలో కీలుబొమ్మలా మారారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు.. ప్రతి భారతీయుడి ఓటుహక్కును కాపాడేందుకు పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అవసరమైతే వాటిని సాధించేందుకు కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) పార్టీ రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ(ూష్ట్రబశ్రీ +ుఅస్త్రష)కి అండగా నిలిచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు.

## డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి
ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబుకు ఉత్తర తెలంగాణ పాటలు -- సామాజిక చైతన్యం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ ప్రకటించింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారు ఆవాల హరిబాబును హృదయపూర్వకంగా అభినందించారు.

తెలంగాణ కోసం అనేక కేసులు, విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, "ఉత్తరతెలంగాణ పాటలు--సామాజిక చైతన్యం" పై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం పట్ల కేటీఆర్ అభినందించారు.

విద్యార్థి ఉద్యమం నుంచి పరిశోధనా రంగం వరకు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ డాక్టరేట్ సాధించడం తో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యార్థి సమాజానికి, తెలంగాణ సమాజానికి మరింత సేవ చేయాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

వారితో పాటు దీ=ూఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ పాల్గొనారు.

## ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారు. అనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

మానసిక బలం కూడా అవసరం

మహిళల భద్రతకు చట్టాలు, పోలీసు వ్యవస్థతో పాటు మానసిక బలం కూడా అవసరమని శైలజ అన్నారు. వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. 'సమాజం ఏమనుకుంటుందో.. బంధువులు ఏమంటారో' అనే ఆలోచనతో సమస్యను దాచిపెట్టకూడదన్నారు. సమస్యను ముందుగానే గుర్తించి ఫిర్యాదు చేస్తే మరింత తీవ్రం కాకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.

హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన

181 మహిళా హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు, 1930 సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్లను మహిళలు గుర్తుంచుకోవాలని సూచించారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. జీరో ఎఫ్ఐఆర్‌పై కూడా అవగాహన అవసరమన్నారు. ఫిర్యాదు సమయంలో అవసరమైతే మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు ఉందని చెప్పారు.

మెడికో విద్యార్థుల ఆత్మహత్యలు కలచివేస్తున్నాయి..

వరుసగా మెడికో విద్యార్థుల ఆత్మహత్యలు తీవ్రంగా కలచివేస్తున్నాయని శైలజ అన్నారు. శ్రావణి, శైలజ కుటుంబాలకు మహిళా కమిషన్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలపై డీఎంఈతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ప్రక్రియకు సంసిద్ధం జిల్లాలో 518 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గ్రేడ్ ఏ ధాన్యానికి - 2461కామన్ రకానికి- 2441

మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిది

07 రకాల సన్న వెరైటీ విత్తనాలకు 500 రూపాయల బోనస్ మిల్లర్ల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సవ్యంగానిర్వహణకేంద్రాల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలుజిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఖరీఫ్ (వానాకాలం) సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లాకలెక్టర్ తిమాసింగ్అధికారులనుఆదేశించారుమంగళవారం,జిల్లాసమీకృతకలెక్టర్కార్యాలయంలోని ప్రజావాణి కాన్ఫరెన్స్ హాల్లోవానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై వ్యవసాయపౌరసరఫరాలశాఖసహకారశాఖ,మార్కెటింగ్,డీఆర్‌డీఓరవాణా,పోలీస్ శాఖల అధికారులతో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ కలిసి కలెక్టర్ సమీక్షసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలను సంసిద్ధంగా తయారు చేసినట్లు చెప్పారు. 2026-27 సంవత్సరానికి గాను జిల్లాలో 03 లక్షల 20వేల హెక్టార్లలో రైతులు వరి సాగు చేసినట్లు అంచనా వేసినట్లు వివరించారు. దొడ్డు రకం -413, సన్న రకం-105 కేంద్రాలు మొత్తం 518 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రేడ్ ఏధాన్యానికి-2461, సాధారణరకం-2441ధరనిర్ణయించినట్లుతెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఐకేపీ (×ఖూ),174, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-300 , సహకార మార్కెటింగ్ సొసైటీ -12 ,(ఫ్రీూ ) ఫార్మర్ప్రొడ్యూసర్ఆర్గనైజేషన్-రైతుఉత్పత్తిదారుల సంస్థ). ఆధ్వర్యంలో -32 కొనుగోలు కేంద్రాలుఏర్పాటుచేస్తున్నట్లుతెలిపారురాష్ట్రంలో ప్రోత్సాహం కోసం ఏడు ప్రాధాన్య వరి రకాలను గుర్తించామన్నారు. ధీూ 5204, ఆర్ఎన్ఆర్ 15048,ఎమీ సోనా,జై శ్రీరామ్ , కెఎన్ఎం 1638, ఔ+ూ 44, కెఎన్ఎం 7715. వివిధ రకాల సన్న రకం వడ్ల బోనస్లపొందుపరిచినట్లు తెలిపారుటార్పాలిన్లు-14353, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్-06, తేమ కొలిచేయంత్రాలు-655,అందుబాటులో ఉంచామన్నారు, గన్ని బ్యాగ్స్ -51 లక్షల 75000 ఉన్నాయన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు ప్రభుత్వాదేశాల మేరకు తీసుకునే విధంగాసిద్ధంగాఉన్నారనితెలిపారు. అదనంగా ఉన్న ప్యాడిని ఇంటర్మీడియట్ గోడౌన్లో స్టోరేజ్చేస్తున్నట్లుతెలిపారు.రైతులు నేరుగాకొనుగోలుకేంద్రాలకేధాన్యంతీసుకువచ్చేవిధంగాచర్యలుతీసుకోవాలని,అన్నారు.ధాన్యం రవాణా చేసే లారీలకు నిబంధనల ప్రకారం ఖచ్చితంగా జీపీఎస్ (లేదా) వాహన స్థాన నిర్ధారణ వ్యవస్థను అమర్చాలని,తద్వారాధాన్యంమళ్లింపును అరికట్టవచ్చని అన్నారు. అలాగే వరికోత మిషన్లను ముందస్తుగా పరిశీలించి, వాటి ఫిట్‌నెస్,భద్రతను సరిచూడాలని రవాణా శాఖ అధికారులకు స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎండ, వర్షాల నుంచి రక్షణ కల్పించేందుకు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, తగినన్ని గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులనుఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ట్రక్కుల్లో లోడింగ్, అన్‌లోడింగ్ చేయడంలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకోవాలనిసూచించారు.ముందస్తుగా క్షేత్రస్థాయిలో గోదాములనుపరిశీలించాలని, వాటి సామర్థ్యాన్నిపర్యవేక్షించాలనిఅధికారులను ఆదేశించారు.అలాగే మహిళాసంఘాలసభ్యులతోముందస్తుగాసమావేశాలు నిర్వహించి, వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణ సాఫీగా సాగేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులనుఆదేశించారు.ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకేంద్రాలనిర్వహణను విజయవంతంగా చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ,డి ఆర్ డి ఓపిడిశ్రీనివాసరావు, సహకార శాఖ అధికారి పద్మ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ ,రవాణా శాఖ అధికారులు, ఇతర సంబంధితశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# పెండింగ్ చలాన్లను కరెంట్ బిల్లులతో అనుసంధానం

**పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూళ్లపై సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది.**

సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా



ఈ-చలాన్లు జారీ చేయడం మాత్రమే కాకుండా.. బకాయిల వసూళ్లకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది.పెండింగ్ చలాన్లను కరెంట్ బిల్లులతో అనుసంధానించే అంశాన్ని కూడా పరిశీలించాలని పేర్కొంది. దేశవ్యాప్తంగా సుమారు రూ.45 వేల కోట్ల చలాన్లు పెండింగ్‌లో ఉండగా.. రూ.25 వేల కోట్లు మాత్రమే రికవరీ అయినట్లు కోర్టుకు వెల్లడైంది.వాహన రిజిస్ట్రేషన్, లైసెన్స్,ాఖజ, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లపై ఆంక్షలు.. వాహనాల జప్తు వంటి మార్గాలపైనా చర్చ!...

# కాకొల్లువారిపాలెంలో అట్టహాసంగా 'పల్లె పండుగ 3.0': ప్రజాభివాదం చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

సందేశం టైమ్స్ (జాతీయ తెలుగు దినపత్రిక)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని కాకొల్లువారిపాలెంలో మంగళవారం నిర్వహించిన ప్రతిష్టాత్మక 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం జనసంద్రం నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది; ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేదికపైకి చేరుకోగానే సభకు తరలివచ్చిన అశేష జనవాహిని నుంచి హర్షధ్వానాలు, నినాదాలతో కూడిన అపూర్వ స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ రెండు చేతులెత్తి ప్రజలకు, కార్యకర్తలకు ఆత్మీయంగా అభివాదం చేస్తూ సభా ప్రాంగణంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని నేతలు స్పష్టం చేయగా, ప్రజల కోలాహలం మరియు ఈలలు కేరింతల నడుమ కాకొల్లువారిపాలెం గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# కోర్పోల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

సంగారెడ్డి /సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్

చౌటకూర్ మండలం పరిధిలోని కోర్పోల్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా కోర్పోల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'వికసిత భారత్', జాతీయవాదం తదితర అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. ప్రాథమిక తరగతుల విద్యార్థులకు నీతి కథలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్పోల్ బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ కౌలగారి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చందాపురం ముకుందం, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సార రాజ్‌కుమార్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పొట్టి మోహన్ ముదిరాజ్, బసవన్నగారి వెంకట్‌రెడ్డి, చందాపురం రమేష్, వార్డు సభ్యులు జిల్లా మమతా మల్లేశం, బేగరి మాణిక్యం, భానుతేజ, బీజేవైఎం నాయకులు




ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, విద్యతో పాటు విలువలు, వ్యక్తిత్వ వికాసం, దేశం పట్ల బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ర్యాగింగ్‌కు నిరసనగా విద్యార్థుల రాస్తారోకో

మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి:





సంగారెడ్డి జిల్లా చౌటకూర్మండలంపరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌కు నిరసనగా జూనియర్ విద్యార్థులు మంగళవారం ఆందోళనకుదిగారు.కళాశాలలో సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్‌ను నిరసిస్తూ జూనియర్విద్యార్థులు161వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సోమవారంరెండోసంవత్సరం ఈఈఈ చదువుతున్న ఓ విద్యార్థినిని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసినట్లు జూనియర్ విద్యార్థులు ఆరోపించారు. ఈఘటనపైకళాశాలప్రిన్సిపాల్‌కుఫిర్యాదుచేసినప్పటికీ తగిన స్పందన రాలేదని వారు పేర్కొన్నారు.దీంతో ఆగ్రహంవ్యక్తంచేసినవిద్యార్థులుమంగళవారంకళాశాల క్యాంపస్ఎదుటబైఠాయించి నిరసనతెలిపారు.అనంతరం విద్యార్థులు 161వ జాతీయ రహదారిపైకి చేరుకునిరాస్తారోకోనిర్వహించారు. ర్యాగింగ్‌కుపాల్పడిన వారిపైచర్యలుతీసుకోవాలని,విద్యార్థులకు కళాశాలలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

# ప్రపంచ చెవిటితన దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం

మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచచెవిటితనదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో న్యాయఅవగాహనకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు హాజరై దివ్యాంగుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, ఉచిత న్యాయ సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.దివ్యాంగులు, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న పిల్లలు తమ హక్కులను తెలుసుకొని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆమెతెలిపారు.సమాజంలో దివ్యాంగుల పట్ల సమానత్వం, గౌరవం మరియు సహానుభూతి కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ మురళీకృష్ణ, ఆర్.ఎం.ఓ. శ్రీ రవి కుమార్, ఈఎన్‌టీ విభాగాధిపతి, ఇతర వైద్యులు, సిబ్బంది, వినికిడి లోపం ఉన్న చిన్నారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.ఈసందర్భంగా దివ్యాంగుల హక్కులు మరియువారికిఅందుబాటులో ఉన్న న్యాయ, వైద్య మరియు సంక్షేమ సేవలపై అవగాహన కల్పించారు.






# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం

**పోలీసుల చర్యలకు కాంగ్రెస్ నాయకుల ప్రశంసలు**

**సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి సెప్టెంబర్ 29 (న్యూస్):**
చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరగడంపై కాంగ్రెస్ నాయకులు పోలీస్ శాఖను అభినందించారు. నిమజ్జన వేడుకల్లో శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టిన చింతకాని ఎస్ఐ జి. నరేశ్‌ను మండల కాంగ్రెస్ నాయకులు, ఘనంగా సత్కరించారు. డీజేల వినియోగంపై నిబంధనలకు అనుగుణంగా నియంత్రణ చర్యలు చేపట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించగలిగామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. డీజేల వినియోగాన్ని నియంత్రిస్తూ ప్రజలకు,




వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం మంచి నిర్ణయమన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహించిన ఎస్ఐ నరేశ్‌తో పాటు పోలీస్ సిబ్బందిని, సహకరించిన వినాయక ఉత్సవ కమిటీలనూ అభినందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యదవ్ మాట్లాడుతూ చింతకాని మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరగడం సంతోషకరమన్నారు. పోలీసుల సూచనలను ప్రజలు, ఉత్సవ కమిటీలు పాటించి సహకరించడం వల్లే నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగాయని తెలిపారు.

**అనంతరం ఎస్ఐ నరేశ్‌కు పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, ఖమ్మం మర్కెట్ కమిటి మజి ఉపాధ్యక్షులు మదుపల్లి బాస్కర్ ,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, ౯ాఖ కాసిం, చిన్నకేశవస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు తిరుపతి యాదయ్య, వీణ మజీద్, అలస్యం బసవయ్య, పంది మురళి, మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్ ,నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, నాగులవంచ దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతిరావు, శిరసాని రమణప్రసాద్,గాంధీనగర్ ఉప సర్పంచ్ వంగూరి రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, నాయకులు పరసగాని సతీష్, దేశబోయిన వెంకటేశ్వర్లు,తల్లూరి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ముమ్మరంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియ

**సందేశం టైమ్స్ (జాతీయ తెలుగు దినపత్రిక)**
రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (౯×=) ప్రక్రియ అత్యంత వేగవంతంగా, పారదర్శకంగా తుది దశకు చేరుకుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (జజూ) కార్యాలయం అధికారికంగా వెల్లడించింది; ఇందులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనలో జారీ చేసిన మొత్తం 44.28 లక్షల నోటీసులకు గాను ఇప్పటికే రికార్డు స్థాయిలో 44.25 లక్షల మంది విచారణను బూత్ స్థాయి అధికారులు (దీూా) విజయవంతంగా పూర్తి చేశారని, మిగిలిన స్వల్ప కేసుల పరిష్కారం కూడా యుద్ధప్రాతిపదికన సాగుతోందని అధికారులు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలు, నకిలీ ఎంట్రీలు లేకుండా సరిదిద్దేందుకు బీఎల్వోలు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.71 కోట్ల మంది ఓటర్ల ఫొటోలను పక్కాగా పరిశీలించి జాబితా స్వచ్ఛతను నిర్ధారించారని, అయితే కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం-6 దరఖాస్తుల విషయంలో తిరుపతి, నెల్లూరు, వైఎస్సార్ కడప జిల్లాల్లో అధిక సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి, వాటిని త్వరితగతిన నిబంధనల ప్రకారం క్లియర్ చేయాలని సంబంధిత జిల్లా ఎన్నికల యంత్రాంగాన్ని ఉన్నతాధికారులు ఆదేశించారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా తుది జాబితాను రూపొందిస్తున్నామని సీఈవో కార్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి.

# జిల్లాలో చదువుకున్న యువతకు స్థానికంగా ఉన్న పరిశ్రమలలోనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా MESIC పోర్టల్ ద్వారా పటిష్ట ప్రణాళికలురూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

**మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి :**
మంగళవారం వీడియో సమావేశ హాలులో జిల్లా నైపుణ్య అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల కమిటీసమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలోచదువుకున్న యువతకు వారు ఎంచుకున్న రంగంలో స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు మరియు నైపుణ్యం గల యువత యొక్క సమగ్ర డేటాబేస్‌నురూపొందించాలన్నారు. నిరుద్యోగ యువత వారు కోరుకుంటున్న రంగంలోదానికిఅనుగుణంగానైపుణ్యాలనుపెంపొందించి,వారికిఉపాధిఅవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. వీజు౯×జ (మెదక్ ఎంప్లాయ్‌మెంట్, స్కిల్స్ అండ్ ఇండస్ట్రీ కనెక్ట్)




పోర్టల్ అనేది విద్యార్థులు, పరిశ్రమలు మరియు యజమానుల మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక డిజిటల్ వేదిక. అని తెలిపారు. ఈ పోర్టల్, మెదక్ జిల్లా యొక్క సమ్మిళిత మరియు సాంకేతికత ఆధారిత యువత ఉపాధి మార్గంగా వివరించారు ఈకార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి రామరాజు,పరిశ్రమల అధికారి యాదయ్య, ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ , సంబంధిత ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో దసరా సెలవులు.. ఎన్నిరోజులంటే?

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్ ప్రతినిధి:**
దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్నారు. తెలంగాణలో అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అలాగే జూనియర్




కళాశాలలకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఉండనున్నాయి. అయితే ఏపీలోని కళాశాలలకు దసరా సెలవులపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాది అక్టోబర్ 20న దసరా పండుగ జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సెలవులపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నిరుపేదలకు శుభవార్త.. ఇందిరమ్మ బీమాతో రూ.5 లక్షల ఆర్థిక భరోసా

**మధిర, సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్ ప్రతినిధి:**



తెలంగాణలోని పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. నవంబర్ 19న ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఆదివారం అభివృద్ధి పనులను ప్రారంభించి, పరిశీలించిన అనంతరం చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. పార్టీ, ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటాయని, గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. 'ఇందిరమ్మ బీమా' పథకం ద్వారా అర్హత కలిగిన పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కవరేజ్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ పథకం అమలుతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# జీరో యాక్సిడెంట్ జోన్గా మెదక్ ను తీర్చిదిద్దాలి.డ్రగ్స్ రహిత సమాజమేమనందరి లక్ష్యం

## జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ ను తీర్చిదిద్దుతూ జిల్లాలో మాదకద్రవ్యాలునియంత్రణపై పట్టు బిగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్అధికారులను ఆదేశించారు.

**మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి:**
కలెక్టరేట్సమావేశమందిరంలోరోడ్డుప్రమాదాల నివారణ మాదకద్రవ్యాల నిర్మూలనపై అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ జిల్లాఅధికారులతో కలిసి అధికారులతోసమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజీరోయాక్సిడెంట్ జోన్ గా మెదక్ ను తీర్చిదిద్దాలని,మాదకద్రవ్యాలనిర్మూలనకుపటిష్ట చర్యలుతీసుకోవాలనిఅధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోడ్డు భద్రత (=ఞుౕ ౢుటవ్ఎ) మరియు మాదకద్రవ్యాల నిరోధం (ఛ్ఞుతీఎౕఅఎం జశీత్తీశీశ్రీ) అనేవి సమాజ రక్షణలో అత్యంత కీలకమైన అంశాలు. అని అన్నారు. గత సమావేశంలోచర్చించిన అంశాలపై ఆర్ అండ్ బి నేషనల్హైవేసమన్వయంతో చేపట్టినఅంశాలపైఅడిగితెలుసుకున్నారు. బ్లాక్స్పాట్స్ ప్రమాదాలు ఎక్కువగాజరిగే(ప్రాంతాలు)గుర్తించడంసైన్ బోర్డుల ఏర్పాటు, మరియు స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం వంటి పటిష్ట చర్యలు తీసుకోవాలని



అన్నారు హెల్మెట్లేకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మరియు మైనర్ డ్రైవింగ్‌లపై కఠినమైనజరిమానాలువిధించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాల నిర్మూలన కోసం మేరకు ఈసమన్వయసమావేశాలుద్వారాముందుకుపోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో గంజాయి, డ్రగ్స్అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు విద్యార్థుల రక్షణ కోసం విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను (ూత్‌ఱ-ణతీబస్త్ర జశీఎఎఱవవం) ద్వారా ప్రణాళిక అబద్ధమైనచర్యలుతీసుకుంటున్నామన్నారు. రోడ్డు



, మార్గాల ద్వారా జిల్లాలోకి వచ్చే మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగాప్రత్యేకనిఘాఉంచుతున్నాయి. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూరోడ్డుప్రమాదాలనివారణకువిస్తృతత నిఖీలునిర్వహిస్తున్నామని, మాదకద్రవ్యాలు వినియోగించడం చట్టరీత్యా నేరమని తనిఖీలు ద్వారా చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్,పోలీస్,రవాణా, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎ పి ఆర్ లగ్జూరియా కాలనీలో బీటీ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి మెట్టు కుమార్ యాదవ్.

పటాన్చెరుసెప్టెంబర్ 30(సందేశం టైమ్స్ బి డేవిడ్)

జెపి కాలనీ డివిజన్ పరిధిలోని ఎ పి ఆర్ లగ్జూరియా కాలనీలో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు జీ హెచ్ ఏం సి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ అమిత్ ఐ ఎ ఎస్ గారిని మంగళవారం వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సహకారంతో, వారి లేఖతో: ఎ పి ఆర్ లగ్జూరియా కాలనీలో నూతన రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి లేఖను జీ హెచ్ ఏం జోనల్ కమిషనర్కు అందజేశారు.రూ.1.80 కోట్లకు పైగా ప్రతిపాదనలు: మొత్తం రూ.1 కోటి 80 లక్షల 20 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలన సమర్పించారు. వర్షాకాలంలో మరింత ఇబ్బందులు: వర్షాలు కురిసిన సమయంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, రహదారులు మరింత అధ్వాన్నంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏ ర్ప డు తు న్నా య ని వివరించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు: కాలనీలో పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన రహదారి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం: రహదారి అభివృద్ధి పనులు పూర్తయితే కాలనీవాసులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలతో పాటు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అభివృద్ధికి నిరంతర కృషి: పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సహకారంతో పటాన్చెరు మరియు జెపి కాలనీ డివిజన్‌లలో మౌలిక వసతుల అభివృద్ధికి



నిరంతరం కృషి చేస్తున్నామని మెట్టు కుమార్ యాదవ్,పేర్కొన్నారు.ఎ పి ఆర్ లగ్జూరియా కాలనీ అభివృద్ధికి అవసరమైన రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి జీ హెచ్ ఏం సి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ,అమిత్ ఐ ఎ యస్ సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యను పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని తెలిపారని మెట్టు కుమార్ యాదవ్,తెలియజేశారు

# సీఎం సహాయనిధి ఎల్ఓసీ అందించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

హైదరాబాద్, సెప్టెంబర్ 30
సందేశం టైమ్స్ ప్రతినిధి:



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన గుమస్తా శ్రీనివాస్, తండ్రి తాండ్ర అనంతయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2,50,000 విలువైన ఎల్ఓసీని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మధు, రవి పటేల్, మాజీ సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్--3లోమెదక్‌షీటీమ్‌కు ప్రథమ స్థానం మహిళలభద్రతఈవ్‌టీజింగ్ నివారణలో విశేష ప్రతిభ అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

మెదక్ సెప్టెంబర్ 30: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి:




మహిళల భద్రత ఈవ్‌టీజింగ్‌నివారణ అవగాహన కార్యక్రమాల్లో మెదక్‌జిల్లాషీటీమ్‌అత్యుత్తమ ప్రతిభ కనబరిచి క్లస్టర్--3లో ప్రథమస్థానంలో నిలిచింది.గత ఎనిమిది నెలలుగా షీ టీమ్ చేపట్టిన నిరంతర పర్యవేక్షణ, అవగాహనకార్యక్రమాలు,సమర్థవంతమైన చర్యలకు ఈ గుర్తింపు నిదర్శనమని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్‌సింగ్‌ఐపీఎస్‌తెలిపారు.మహిళలు,బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యాసంస్థలు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈవ్‌టీజింగ్, మహిళల వేధింపులను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని భద్రత కల్పించాలని సూచించారు.

# ఆయిల్‌పామ్ సాగులో నాణ్యమైన మొక్కల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి

సంగారెడ్డి, సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్ ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు నాణ్యమైన మొక్కలు అందించేందుకు నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఝరాసంగం మండలం పోటిపల్లి గ్రామంలో గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం, నిర్వహణ, నీటి యాజమాన్యం, నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం, సరైన నీటి యాజమాన్యం కీలకమని, నర్సరీల్లో నిర్దేశించిన ప్రమాణాలు, ఎరువుల వినియోగం, మొక్కల ఆరోగ్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ఆరోగ్యకరమైన నాణ్యమైన మొక్కలు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతులకు ఆయిల్‌పామ్ మొక్కకు రూ.193 చొప్పున రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఫీూా) కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, రైతులు, ఫీూాలను మరింత బలోపేతం చేయడంతో పాటు పంటల నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం ద్వారా రెండు ఎకరాల స్థలం సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడ కోల్డ్‌స్టోరేజ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులు, ఫీూాలకు ప్రయోజనం చేకూరుతుందని



పేర్కొన్నారు. అధికారులు నర్సరీ వివరాలను కలెక్టర్‌కు వివరిస్తూ 60 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నర్సరీలో సుమారు 3 లక్షల ఆయిల్‌పామ్ మొక్కల ఉత్పత్తి సామర్థ్యం ఉందని, నర్సరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి రూ.35,36,154 సబ్సిడీ అందినట్లు తెలిపారు. ప్రైమరీ నర్సరీలో మొక్కలను సుమారు 90 రోజుల పాటు పెంచి అనంతరం సెకండరీ నర్సరీకి తరలిస్తారని, ప్రస్తుతం ప్రైమరీ నర్సరీలో సుమారు 1.47 లక్షల మొక్కలు, సెకండరీ నర్సరీలో రైతులకు పంపిణీ చేసే వరకు సుమారు తొమ్మిది నెలల పాటు పెంచే 2.70 లక్షల మొక్కలు ఉన్నట్లు వివరించారు. రైతులకు పంపిణీ చేసే సమయంలో మొక్కలు 10--12 నెలల వయస్సు, 1--1.2 మీటర్ల ఎత్తు, 20--25 సెం.మీ. కాండం చుట్టుకొలత, 10--12 ఆరోగ్యకరమైన ఆకులు కలిగి ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. సోమేశ్వర్ రావు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారులు పండారి, కె. సునీత, అదనపు వ్యవసాయ అధికారి వైద్యనాథ్,



మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, శైలజ, కేవీకే శాస్త్రవేత్త, గోద్రెజ్ అగ్రోవేట్ నర్సరీ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏజీఎం ఈశ్వర్ రెడ్డి, హెచ్ఈఓ సతీష్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా ఎస్ జీ ఎఫ్ మండల స్థాయి పోటీలు.లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్చెరు 30(సందేశం టైమ్స్ బి డేవిడ్)మంగళవారం

పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్చెరువు మండల స్థాయి క్రీడోత్సవాలను.. ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, శివారెడ్డి, వెంకటేష్, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, వివిధ పాఠశాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగు విస్తరణ వేగవంతం చేయాలి: మంత్రి తుమ్మల

హైదరాబాద్, సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను మరింత వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయిల్‌ఫెడ్ ప్రధాన కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు మొక్కల సరఫరా నుంచి ఆయిల్‌పామ్ గెలల సేకరణ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లక్ష్యాన్ని సాధించాలని, నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్న వెంటనే రైతులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి అర్హులైన రైతులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. గెలల సేకరణ కేంద్రాల్లో అవకతవకలకు తావులేకుండా సమగ్ర ఆడిట్ నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పనితీరు సరిగా లేని ఆయిల్‌పామ్ కంపెనీలకు కేటాయించిన జిల్లాలను రద్దు చేసి సమర్థవంతమైన సంస్థలకు అప్పగిస్తామని హెచ్చరించారు. నిర్ణీత సమయానికి విధులకు



హాజరుకాని సిబ్బందిపై మంత్రి అసహనం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని సూచించారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు మాజీ ఎంపీ నామ శ్రీకారం

**కుటుంబ సభ్యుల వివరాలు నమోదుతో గ్రాడ్యుయేట్ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రారంభించిన - మాజీ ఎంపీ నామ**

**గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై నామ ప్రత్యేక దృష్టి - మాజీ ఎంపీ నామ**

**అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు కావాలి - మాజీ ఎంపీ నామ**





**సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శెట్టి సురేష్ ఖమ్మం:**
వరంగల్--ఖమ్మం--నల్గొండ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఓటర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముందుగా తన కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్ వివరాలను నమోదు చేయించారు. నామ సతీమణి చిన్నమ్మ, కుమారులు పృథ్వీ తేజ, భవ్య తేజ ల తో పాటు కమ్మ రవి, కమ్మ జ్యోత్స్న, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ, నామ సాయిరాం, కావ్య, రవీందర్, ప్రసన్న కుమారి తదితర 15 మంది కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించారు. అనంతరం పలువురు గ్రాడ్యుయేట్ల వివరాల నమోదుకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది గ్రాడ్యుయేట్ల వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కీలకమైనందున అర్హులైన పట్టభద్రులందరి వివరాలను సేకరించి నమోదు చేయించే దిశగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నామ సూచించారు. ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను సంప్రదించి, నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో నామ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడువు లోపు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, అర్హులైన వారందరి వివరాలను నమోదు చేయించాలని నామ సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం ఈ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌తో దరఖాస్తు చేయించాలని నామ సూచించారు.

# డాక్టర్ రవికాంత్ సేవలను జీవితాంతం మరిచిపోలేను





**విజయవాడ సందేశం టైమ్స్ ప్రతినిధి సెప్టెంబర్ 30**
విజయవాడ హాస్పిటల్ లో నా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మరోసారి విజయవాడకు వచ్చి డాక్టర్ రవికాంత్ ని సంప్రదించి ఆసుపత్రిలో చేరాను. గత పది సంవత్సరాలుగా నాకు ఉచితంగా వైద్యం అందించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందిస్తూ డాక్టర్ రవికాంత్ సార్ ఎంతో మానవతా దృక్పథంతో ఆదుకుంటున్నారు. విజయవాడకు వచ్చిన ప్రతిసారీ నా ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అవసరమైన చికిత్స అందిస్తూ మందులు కూడా ఉచితంగా ఇస్తున్నారు. తనకు డాక్టర్ రవికాంత్ అందిస్తున్న సేవలు పునర్జన్మ ప్రసాదించినంత గొప్పవని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని, గతంలో తనను ఆదుకుని కాపాడిన డాక్టర్ రవికాంత్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆసుపత్రి మేనేజర్ శివకుమారి మేడం, మేనేజర్ రాజేష్ గారితో పాటు ఆసుపత్రి సిబ్బంది అందరికీ హృదయపూర్వక నమస్కారాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్ ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రి అజారుద్దీన్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి పనులపై మంత్రితో విస్తృతంగా చర్చించారు. గతంలో ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో మైనార్టీల సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న షాదీఖానా భవనానికి రూ.50 లక్షల నిధులు, మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ మహిళల స్వయం ఉపాధి కోసం 200 కుట్టు మిషన్లను మంజూరు చేసినందుకు మంత్రి అజారుద్దీన్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద మైనార్టీ మహిళలు, యువతులకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అదనంగా మరో 500 కుట్టు మిషన్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే అదనపు కుట్టు మిషన్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, నారాయణఖేడ్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా సిద్ధి వినాయక ఆలయంలో ఎస్పీ పరిశీలన

**రేజింతల్, సెప్టెంబర్ 30సందేశం టైమ్స్ ప్రతినిధి:**



అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా రేజింతల్‌లోని సిద్ధి వినాయక ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆలయాన్ని సందర్శించి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల రాకపోకలు, క్యూలైన్ల నిర్వహణ, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

# జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీ ఏం ఆర్...



**పటాన్చెరుసెప్టెంబర్ 30(సందేశం టైమ్స్ బి డేవిడ్)**
మదీనగూడ నుంచి రుద్రారం మీదుగా సంగారెడ్డి వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోకి ప్రవేశించే వారికి ఆకర్షణీయంగా ఉండేలా స్వాగత తోరణం నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా స్వాగత తోరణం సమీపంలో యూటర్న్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనులు ఆశించిన వేగంతో కొనసాగకపోవడంపై ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ఈఈ శ్రీనివాస్, డిఈ సందీప్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, కుమార్ గౌడ్, శివారెడ్డి, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
ధర్పల్లి మండలంలోని దుబ్బాక గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ 12 మంది లబ్ధిదారులకు సుమారు రూ.6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదరి పోతున్న,సంతోష్ రెడ్డి, ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల లో యోగా బోధనకు అర్హత కలిగిన యోగా గురువులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కి వినతిపత్రం అందజేత**



సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల లో యోగా క్లాసులు బోదించేందుకు వ్యాయామ ఉపాధ్యాయుల కు (గ్రాజు) బాధ్యతలు అప్పగించటం అభ్యంతరకరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గత సంవత్సరం ప్రతి పి.యం.శ్రీ. పాఠశాల ల లో అర్హత కలిగిన యోగా గురువు లను నియమించు కొని పిల్లల కు యోగ విధ్య ను బోధించారు నెలకు 12500 వేతనం తో గత సంవత్సరం కొంత మంది యోగా గురువు లను నియమించారు యోగ గురువులను తెలంగాణ ప్రభుత్వం ప్రతి పి.యం.శ్రీ. పాఠశాలల లో ఉద్యోగం ఏర్పాటు చేసి యోగ విద్యను బోధిస్తున్నారు అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా యోగ విధ్య కు గురువులు గా అనుభవం అర్హత కలిగిన యోగా గురువు లను అపాయింట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ మేరకు నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది

# బండారుగుంపు ఐటీడీఏ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ దుర్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ అశ్వారావుపేట, మండలంలోని బండారుగుంపు ఐటీడీఏ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యాభ్యాసంలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో బొల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పెనుబల్లి రవికుమార్, కనితి పాపయమ్మ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఆర్ఎంపీ పిఎంపి ల 'అడ్డగోలు' వైద్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!

**- కిరాణా దుకాణాలు గా మారిన ఆర్ఎంపి పిఎంపి వసూళ్లు**

సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
ఆర్మూర్ మండలం మరియు గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆర్మూర్ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స అందించాల్సిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధిని దాటి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సరైన అర్హతలు, అనుమతులు లేకుండానే క్లినిక్లను ఏర్పాటు చేసి, ఆసుపత్రుల తరహాలో చికిత్స అందిస్తున్నారనే విమర్శలు ఆర్మూర్ మండలంలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన కేంద్రాలు అనధికార ఆసుపత్రులుగా వ్యక్తమవుతోంది. మారుతున్నాయనే ఆందోళన ఆర్మూర్ మండలం లో దాదాపు 40 మందికి పైగా ఆర్ఎంపీ పిఎంపి లు ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు మాత్రమే మారుమూల గ్రామాల్లో ఉదయం, సాయంత్రం తిరుగుతూ క్లినిక్ కే ఇల్లుగా మార్చారు ? ప్రజలకు ప్రాథమిక చికిత్స అందిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు ప్రత్యేకంగా క్లినిక్లను ఏర్పాటు చేసుకుని వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పరిధి దాటి 'కార్పొరేట్' వైద్యం ఆర్మూర్ మండల పరిధిలో పలువురు ఆర్ఎంపీ పిఎంపి లు నిబంధనలను ఉల్లంఘిస్తూ తమ పరిధికి మించి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణ జ్వరం, జలుబు, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలతో వచ్చే రోగుల నుంచి ఓపీ ఫీజుల పేరుతో వందల రూపాయలు వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కొన్ని క్లినిక్లలో అనధికారికంగా బెడ్లు ఏర్పాటు చేసి, రోగులకు సెలైన్లు ఎక్కించడం, ఐవీ క్యాన్యులాలు ఏర్పాటు చేయడం, వివిధ రకాల ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి చికిత్సలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రథమ చికిత్స అందించిన అనంతరం అవసరమైతే పీహెచ్సీ లేదా సంబంధిత ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి ఉండగా, కొందరు ఆర్ఎంపీ పిఎంపి లు తమ పరిధిని దాటి చికిత్స అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్లినిక్లలోనే ఫార్మసీలు.. ప్రిస్క్రిప్షన్ల దందా! కొన్ని ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల్లోనే మందుల దుకాణాలను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎంబీబీఎస్ వైద్యుల తరహాలో సొంత లెటర్హెడ్లపై ప్రిస్క్రిప్షన్లు రాస్తూ, తమ వద్దే మందులను విక్రయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రోగి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా అంచనా వేయకుండానే వివిధ మందులు, యాంటీబయాటిక్స్ వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన వైద్య పర్యవేక్షణ



లేకుండా చికిత్స చేయడం వల్ల రోగుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

ఆర్మూర్ మండలం లో నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత వైద్యారోగ్య శాఖ అధికారులు, స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు తగిన స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ క్లినిక్లపై తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్నట్లు, అనుమతులు లేకుండా మందులు విక్రయిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా కోరుతున్నారు. తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా సుంకరి రంగన్న నియామకం

**- పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: సుంకరి రంగన్న..**

సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
ఆర్మూర్ పట్టణానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సుంకరి రంగన్న గతంలో భారతీయ జనతా యువమోర్చాగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నిజామాబాద్ జిల్లా విడిసి కన్వీనర్ గా రెండుసార్లు కౌన్సిలర్, గా మూడుసార్లు జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్గ, ఈరోజు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు సుంకరి రంగన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిల పైసి బోర్డు పల్లె గంగారెడ్డి కి సుంకరి రంగన్న ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు. అలాగే తననియామకానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుంకరి రంగన్న మాట్లాడుతూ.. బీజేపీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఓబీసీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సుంకరి రంగన్న తెలిపారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.సుంకరి రంగన్నకు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పదవి లభించడంతో ఆర్మూర్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగన్నకు పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతమై అధికారంలోకి రావడం ఖాయమని సుంకరి రంగన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# బీబీపేటలో శిథిలావస్థకు చేరిన వంతెన..

**-వెంటనే మరమ్మతులు చేపట్టాలి..**

**-ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు**

సెప్టెంబర్ 30 సందేశం టైమ్స్
గతేడాది కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బీబీపేట మండల పరిధిలోని వంతెనకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ప్రభుత్వం, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని తాజా మాజీ ఎంపీటీసీ భర్త, ముదిరాజ్ నాయకుడు కొరివి నర్సింహులు ఆరోపించారు.దెబ్బతిన్న వంతెనపై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు భారీ వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో వంతెన మరింత బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు కురిసే సమయంలో నీటి ప్రవాహం కారణంగా వంతెన లోపలి భాగం మరింత దెబ్బతిని కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వంతెన సమస్యపై గతంలో పలుమార్లు వార్తలు ప్రచురితమైనప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వంతెనను పలుమార్లు పరిశీలించి వెళ్లినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తెలిపారు.ఈ మార్గం బీబీపేట మండలానికి ప్రధాన రహదారి కావడంతో వంతెన కూలిపోతే ఇస్సానగర్, ఉప్పరపల్లి, తుజాల్‌పూర్, షేర్‌బీపేట, రాంపూర్, నస్కల్, యాడారం, జనగామ, చిత్రంపల్లి తదితర గ్రామాలకు రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు.వంతెన పూర్తిగా కూలిపోయిన తర్వాత కొత్తగా నిర్మాణం చేపట్టడం కంటే ముందుగానే అవసరమైన నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని కొరివి నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే బలమైన కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. అలాగే వంతెనపై భద్రతా చర్యలు చేపట్టి, రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు.

4